# ఢిల్లీకి చక్కర్లు

■ ఢిల్లీ వెళ్లడం తప్ప.. తెలంగాణకు చేసిందేమీ లేదు
■ తెలంగాణ సీఎం రేవంత్‌పై కేటీఆర్ విసుర్లు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇప్పుడు 36వ సారి కూడా రేవంత్‌రెడ్డి ఢిల్లీ పోయారని విమర్శించారు. ఎన్నిసార్లు ఢిల్లీ పోయి కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. హోంశాఖ ,విద్యాశాఖ, సంక్షేమ శాఖకు మంత్రులను కూడా నియమించుకోలేని అసమర్థుడు రేవంత్ రెడ్డి.. తెలంగాణ నుంచి కేసీఆర్ ఆనవాళ్లను చెరిపి వేస్తాడా అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ యాదికొస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఢిల్లీ వెళ్లడం తప్పా తెలంగాణకు రేవంత్ ఏం చేశారని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు సహాయక చర్యలను మరింత వేగవంతంగా కొనసాగిస్తూనే జరిగిన ప్రమాదంపై,అందుకు బాధ్యులైన వారిపై విచారణ చేపట్టాలని కోరారు. ఇవాళ(మంగళవారం) కేటీఆర్ ఒక ప్రతిక ప్రకటన విడుదల చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని కేటీఆర్ తెలిపారు. తాజాగా ఎస్-ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం వల్ల ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం జరిగిందని చెప్పారు. ఇంతకుముందు సుంకిశాలా, పెద్దవాగు ప్రమాదాలు జరిగినప్పుడు కూడా రేవంత్ ప్రభుత్వం ఎలాంటి దర్యాప్తు చేయలేదని, బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ ప్రమాదాలపై హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా, చాలా అంశాలపై న్యాయ కమిషన్‌ల ఏర్పాటు కోసం డిమాండ్ చేశారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అనేక న్యాయ కమిషన్‌లు ఏర్పాటు చేశారని తెలిపారు. తాజా ప్రమాదాలపై న్యాయ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఆర్మీ, ఇతర సంస్థల సహాయంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెంటనే వెనక్కి తీసుకువచ్చేలా ప్రభుత్వం మరింతగా కృషి చేయాలని కేటీఆర్ కోరారు.

**రోమ్ చక్రవర్తి నీరోను తలపిస్తున్న రేవంత్**

“అధికార పార్టీని వదిలిపెట్టి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలో స్వల్ప కాలంలోనే చేరుతున్నారంటే ఆ పార్టీ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో వీస్తున్న గాలికి సంకేతం ఇది. ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ మాత్రమే కాదు సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీని వదిలి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. కేవలం 48 గంటల్లోనే రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు . ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో 8 మంది కార్మికులు చిక్కుకొని ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన, ఓడిన ఫరక్ లేదని రేవంత్ చిద్విలాసంగా మాట్లాడుతున్నాడు.. ఒకప్పటి రోమ్ చక్రవర్తి నీరో లెక్కనే రేవంత్ రెడ్డి కూడా వ్యవహరిస్తున్నారు. నిజానికి మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి తాను ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ రెడ్డి కలలో కూడా ఊహించుకోలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రోజుకు ఒక రైతు చొప్పున ఇప్పటివరకు 450 మంది రైతులు చనిపోయారు. రైతు ఆత్మహత్యలను గణనీయంగా తగ్గించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ మాత్రమేనని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లోనే ప్రకటించడం కేసీఆర్ పాలన దక్షత, రైతులపై ప్రేమకు నిదర్శనం. గోదావరి నదిని 80 మీటర్ల నుంచి 618 మీటర్ల పైకి తీసుకొచ్చి కొండపోచమ్మ సాగర్‌ను కేసీఆర్ నింపారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా కాలేశ్వరంను నిర్మించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజ్‌లలో 340 పిల్లర్లు ఉన్నాయి. అందులోని ఒక పిల్లర్ పర్రె వస్తే ఇదే కాంగ్రెస్ నాయకులు నానా యాగి చేశారు . కాంగ్రెస్, బీజేపీ నేతలు కాలేశ్వరంపై దుష్ప్రచారం చేసి తెలంగాణ ప్రజల మనసుల్లో విష బీజాలు నాటారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయినా, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోతే, ఖమ్మం పెద్దవాగు బ్రిడ్జి కొట్టుకుపోతే ఏ బీజేపీ నాయకుడు మాట్లాడటం లేదు. ఇవాళ రేవంత్ ప్రభుత్వానికి రక్షణ కవచంలా ప్రధాని మోదీ పనిచేస్తున్నారు. కాలేశ్వరం పిల్లర్ పర్రె బాయడంపై హడావుడి చేసిన ఎన్డీఎస్ఏ ఈ ప్రమాదాల విషయంలో మౌనంగా ఎందుకు ఉంది. సుంకిశాల ప్రమాదంపై వివరాలు ఇవ్వాలని ఆర్టీఐ కింద దరఖాస్తు చేస్తే దేశ భద్రతకు సంబంధించిందని రేవంత్ ప్రభుత్వం చెబుతోంది. తెలంగాణలో రాహుల్, రేవంత్ టాక్స్ వసూలు చేస్తున్నారని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించినా ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు బీజేపీ ప్రభుత్వం తీసుకోలేదు. రూ. 2కోట్ల లాభం మాత్రమే అర్జించిన రేవంత్ బామ్మర్దికి సంబంధించిన శోధా కంపెనీకి రూ.1137 కోట్ల అమృత్ కాంట్రాక్ట్‌ను రేవంత్ రెడ్డి అక్రమంగా కట్టబెట్టారు. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ఆరు నెలలు అవుతున్న ఇప్పటిదాకా చర్యలు లేవు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై ఈడి దాడులు జరిగిన ఇప్పటిదాకా అసలు ఏం జరిగిందో ఈడీ బయట పెట్టడం లేదు. తెల్లారి లేస్తే కేసీఆర్‌ను విమర్శించే రేవంత్ రెడ్డి బీజేపీని ఒక్క మాట కూడా అనడు. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఉన్నన్ని రోజులు తమ పప్పులు ఉడకవని కాంగ్రెస్, బీజేపీలు కుట్రలు చేస్తున్నాయి. లగచర్లలో తన అల్లుడి ఫ్యాక్టరీకి భూములు ఇవ్వనందుకే అక్కడి రైతులపై రేవంత్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారు” అని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు..

**కొడంగల్‌లో రేవంత్‌పై తిరుగుబాటు**

“లగచర్ల లంబాడ సోదరుల కోసం ఢిల్లీ వరకు వెళ్లి కొట్లాడి వాళ్లకు బెయిల్ ఇప్పించినం. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతామంటూ కొడంగల్ నియోజకవర్గంలోనే తిరుగుబాటు మొదలైంది. కడియం శ్రీహరికి దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలి. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయి. అక్కడ బీఆర్ఎస్ పార్టీ బంపర్ మెజార్టీతో గెలుస్తుంది. తెలంగాణ ప్రజలు ఇప్పుడిప్పుడే పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయనందుకు బాధపడుతున్నారు. రేవంత్ రెడ్డిని చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ విలువ అర్థమవుతోంది. రైతుల ఖాతాల్లో టకీ టకీమని పైసలు పడతల్లేవు కానీ ఢిల్లీలో ఉండే రాహుల్ గాంధీకి మాత్రం టకీ టకీమని రేవంత్ రెడ్డి పైసలు పంపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేశారు. పది నెలల కేసీఆర్ పాలనలో మేము చేసిన అప్పు సంవత్సరానికి రూ.41 వేల కోట్లు. ఆ అప్పులతో సంక్షోభంలో ఉన్న విద్యుత్ రంగాన్ని సంస్కరించాం. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాలేశ్వరంను కట్టాం. గుక్కెడు మంచినీళ్ల కోసం కిలోమీటర్లు నడిచే దురావస్థ నుంచి తెలంగాణ ఆడబిడ్డలను కాపాడేందుకు మిషన్ భగీరథను ప్రారంభించాం. ఇంటింటికీ నల్లా పెట్టి మంచినీళ్లు ఇచ్చాం. రైతుబంధు రూపంలో రూ.73 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాలో సమయానికి వేశాం. రూ.28 వేల కోట్లతో రెండుసార్లు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేశాం. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ కట్టామన్నారు.




నవభూమి
హైదరాబాద్
26 ఫిబ్రవరి,2025 బుధవారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in


# బాలుని కిడ్నాప్ కేసులో నిందితుల అరెస్టు

❑ బాలుడిని తల్లి తండ్రులకు అప్పగించిన పోలీసులు
❑ బాలుని కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులను అభినందించిన డిసిపి సురేష్ కుమార్







**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 25:(నవభూమి ప్రతినిధి)** పుట్ పాత్ పైతల్లి ప్రక్కన రాత్రి సమయంలో నిద్రిస్తున్న పసిబాలుడిని దుండగులు ఎత్తుకెళ్లారు. ఉదయం చుట్టుప్రక్కల వెతికి చివరికి తల్లి రోదిస్తూ సనత్ నగర్ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకొని కేసును చేధించి 8 నెలల బాలుడిని సురక్షితంగా పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. పతేనగర్ శివాలయం రోడ్డులో కలివల గీత రాధేయ భార్యభర్తలు స్క్రాప్ సేకరించి అమ్ముకొని తమ ఇద్దరు పిల్లలతో జీవించేవారు. ఈ నెల 23 వతేదీన రాత్రి తల్లి గీత దగ్గర నిద్రిస్తున్న 8 నెలల బాలు డు శివం ను ఇద్దరు దుండగులు పథకం ప్రకారం కిడ్నాప్ చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు డిసిపి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు బాలుడి కిడ్నాప్‌కు ముందే పాల డబ్బా కొన్నట్లుగా గుర్తించి ఆకోణంలో దర్యాప్తు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బీహార్‌కు చెందిన సత్యనారాయణ ,శోభాదేవి దంపతులకు పిల్లలు లేకపోవడంతో సత్యనారాయణ తన సహచరుడు సన్నీకుమార్ పాండేతో కలసి ప్లాన్ ప్రకారం పేధకుటుంబానికి చెందిన బాలుడిని కిడ్నాప్ చేస్తే ఎలాంటి సమస్యలు ఉండవని భావించి బాలుడిని ఎత్తుకెళ్లినట్లుగా పోలీసుల విచారణలో తేలింది. కిడ్నాపర్స్ నుండి బాలుడిని తల్లిదండ్రులకుఅప్పగించినిందితులు సత్యనారాయణ, సన్నీకుమార్ పాండేని రిమాండుకు తరలిస్తునట్లు బాలనగర్‌డిసిపి సురేష్ కూమార్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కేసును చేధించిన సనత్ నగర్ పోలీసులను డిసిపి అభినందించారు

# మార్చి ఒకటి నుంచే కొత్త రేషన్ కార్డులు

గుడ్ న్యూస్ చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్

**హైదరాబాద్ ఫిబ్రవరి 25:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ ఏడాది మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్-285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్ జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు.

# హైదరాబాద్ నుంచి ఉమ్రకు బయలుదేరిన ముస్లిం సోదరులు



**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిది:**–అల్ మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ హజ్ అండ్ ఉమ్రా గ్రూప్ మ నిసాబ్ ట్యాంక్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ అల్హాజీ హఫీజ్ ముహమ్మద్ ఫయాజ్ అలీ ఉమ్రా కోసం హైదరాబాద్ నుండి మదీనాకు బయలుదేరారు. తదుపరి కాన్వాయ్ ఏప్రిల్7 న బయలుదేరుతుంది మరియు కాన్వాయ్ మే 23 న అల్–మిజాన్ నుండి హజ్ చెల్లించడానికి బయలుదేరుతుంది. ఈ కార్యక్రమంలో జీఎం ఖాన్ అల్హాజ్ మహమ్మద్ ఫవాద్ అలీ హఫీజ్ మహమ్మద్ ఫాజిల్ అలీ పాల్గొన్నారు

# ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, నవభూమి ప్రతినిధి.** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 1195 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 108, విద్యుత్ శాఖ కు సంబంధించి 66, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 30, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 01, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 937 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 53 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, నవభూమి ప్రతినిధి:**–రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం టిని–టాట్స్ హైస్కూల్ కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీతో పాటు కలిసి పాఠశాల రజతోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఆహ్వానించారు.ఖమ్మం బస్ డిపో రోడ్డులో ఈ పాఠశాల నెలకొంది.తన పాఠశాల రజతోత్సవాల సందర్భంగా వచ్చే నెల (మార్చి)ఒకటవ తేదీన నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ భాస్కర్ ఎంపీ రవిచంద్రను మంగళవారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఖమ్మం పెవిలియన్ మైదానం పక్కనే ఉన్న శ్రీభక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం ఉదయం జరిగే ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేయనున్నట్లు శెట్టి భాస్కర్, ఆకుల గాంధీలు తెలిపారు.

# కేంద్రం యాసంగికి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని చెప్పి, 6.81 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే ఇచ్చింది- మంత్రి తుమ్మల



**హైదరాబాద్, ఫిబ్రవరి 25, నవభూమి ప్రతినిధి–** కేంద్రం సహాయనిరాకరణ చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వ ముందస్తు చర్యలతో యూరియా సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకున్నాము – మంత్రి తుమ్మల – బిజెపి నాయకులు చెబుతున్నట్టు అధనంగా ఇచ్చారన్నది అవాస్తవం – మంత్రి తుమ్మల– అదేవిధంగా ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నట్టు అక్కడక్కడా యూరియా లేదని వస్తున్న వార్తలు కూడా అవాస్తవం – మంత్రి తుమ్మల

# కీసరగుట్టలో బ్రహ్మోత్సవాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి25, నవభూమి ప్రతినిదు**–మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కీసరగుట్ట లో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు రాత్రి 9 గంటలకు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్,మేడ్చల్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డిలి శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను స్వామివారికి అందిస్తారు. అనంతరం కళ్యాణోత్సవంలో తెలంగాణ ప్రభుత్వ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు

# పాత్రికేయులు రామకృష్ణ తల్లి లక్ష్మమ్మ దినకర్మ

■ పలువురు రాజకీయ కుల సంఘాల నేతలు హాజరు





**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 25 (నవభూమి.):**–రాజేంద్రనగర్ నియోజకవర్గం పాత్రికేయులు పోతురాజు రామకృష్ణ మాతృమూర్తి పోతురాజు లక్ష్మమ్మ,ఈనేల 10 వ తేదీన అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతు ఆరోగ్యం క్షిణించడంతో 16 వ తేదీ ఉదయం మృతి చెందింది. సోమవారం 24 వ తేదీన దినకర్మ మరియు సంతాప సభ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి బుద్వేల్ లోని తమ స్వగృహంబున నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల,వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్,రంగారెడ్డి జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్, ఎమ్మార్పీఎస్ నేత వనం నర్సింహా మాదిగ,క్యాసారం శంకర్ రావు మాదిగ, ప్రేమావతి పెట్ గ్రామ జైభీమ్ జైరామ్ సంఘం సభ్యులు గోల్కొండ రాజ్ కుమార్, ఎడ్లకాడి సూర్యం, ఎడ్లకాడి అనిల్, అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరని ప్రసాద్,కోరని వరప్రసాద్ అడ్వకెట్, రాజేంద్రనగర్ డివిజన్ భాజపా అధ్యక్షుడు జి. బాబురావు, రాజేంద్రనగర్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ రిపోర్టర్లు భుజంగరెడ్డి, వెంకట్,బాలమురళి కృష్ణ, సుజీవన్ రెడ్డి,నర్సింహా, రవికుమార్, బుచ్చన్న, సతీష్, నర్సింహా, గణేష్, రాజేష్, వెంకటేష్, విజయ్, పలువురు అధికారులు, హాజరై ఆమే చిత్ర పటం వద్ద పుష్పాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రామకృష్ణ కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యాన్ని ఇచ్చారు. గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పోతురాజు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయించిన,ఓం సాయి భజన మండలి బృందం వారు ఎల్లమయ్య, శ్యామ్ కుమార్, అద్వర్యంలో ఆలపించిన గీతాలు అందరిని కంటతడి పెట్టించాయి.

# మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

■ శివభక్తుల ఆకట్టుకునే విధంగా శివాలయాలను విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దారు

■ భక్తుల దర్శనం కోసం శివాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

■ ఒక్క పొద్దులు ఉండే భక్తుల కోసం శివాలయం కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు



**మేడ్చల్ – ఫిబ్రవరి 25:(నవభూమి బ్యూరో)** మహాశివరాత్రికి పర్వదినానికి శివాలయాల ఆలయం కమీటి సభ్యులు శివాలయం ను తీర్చిదిద్దారు. మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ తో పాటు, శివారు ప్రాంతాల్లో శివాలయాలను ఆలయం కమిటి సభ్యులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు మేడ్చల్ జిల్లాలోని కీసరగుట్ట లోని శైవ క్షేత్రం తో పాటు, రంగారెడ్డి, హైదరాబాద్ కుత్బుల్లాపూర్, ఉపుల్, కూకట్పల్లి,శేర్ లింగం పల్లి, అల్వాల్, కాప్రా, మల్కాజిగిరి, ఎల్ బినగర్, రాజేందర్ నగర్ తో పాటు, హైదరాబాద్ ఆయా ప్రాంతాల్లో శిల్పాలను ఆలయకమిటి శివాలయాలను భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.శివభక్తుల కోసం ప్రత్యేకం ఏర్పాటు, భక్తులను ఆకట్టుకునే విధంగా శివాలయాలను తీర్చి దిద్దారు. కీసర తరహాలో కుత్బుల్లాపూర్ లోని సూరారం లోని మెయిన్ రోడ్డు లో శివభక్తుల కోసం శివాలయం ను తీర్చిదిద్దారు. బుధవారం ఉదయం నుంచే భక్తుల శివాలయాలను దర్శించుకోన్నారు. శివాలయాలో అభిషేకాలు తో పాటు, ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు.

# ఎస్ఎల్‌బిసి ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి





**హైదరాబాద్, ఫిబ్రవరి 25, నవభూమి ప్రతినిధి–** ఎస్ ఎల్ బి సి ప్రమాద సంఘటన స్థలాన్ని మరి కాసేపట్లో పరిశీలించి సహాయ కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ.ప్రమాద జరిగిన స్థలానికి చేరుకున్న మంత్రులు.
అనంతరం ప్రాజెక్ట్ స్థలంలోని జేపి కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయ కార్యక్రమాలపై సమీక్ష. ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణా శాఖ స్పెషల్ సి.ఎస్. అర్విందే కుమార్, సీఎండీ ముషరాఫ్ అలీ, స్పెషల్ ఆఫీశర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, చౌహన్, టన్నెల్ రంగ నిపుణులు క్రిస్ కూపర్, రాబిన్స్ కంపెనీ ప్రతినిధి గ్రేన్ మేకర్డ్, ఉత్తరాకండ్ లో ఇలాంటి దుర్గటనలో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన నిపుణుల బృందం, ఆర్మీ, ఉత్తర కాశీ టన్నెల్ రెస్క్యూ ర్యాట్ మైనర్స్ గ్రూప్ ప్రతినిధి ఫిరోజ్ కురేషి, ఇతర ఉన్నతాధికారుల బృందం

# హలీం తయారీలో పరిశుభ్రత పాటించాలి

## శేరిలింగంపల్లి జోన్ హలీం విక్రయదారులతో సమావేశం




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 25:** హలీం తయారీ సందర్భంగా పరిశుభ్రత పాటించాలని జిహెచ్ఎంసి అధికారులు సూచించారు. శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆదేశాల మేరకు జోన్ పరిధిలోని శేరిలింగంపల్లి, చందానగర్, యూసుఫ్ గూడ, రామచంద్రపురం-పటాన్ చెరు సర్కిళ్లకు చెందిన హలీం విక్రయదారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. హలీం తయారీలో పాటించాల్సిన ప్రమాణాలు, తీసుకోవాల్సిన పరిశుభ్రత చర్యలు, వాటిని సజావుగా పంపిణీ చేయడం గురించి అధికారులు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి జోన్ వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డా.విల్సన్, వెటర్నరీ ఆఫీసర్ అబ్దుల్ బాసిత్, అన్ని సర్కిల్ల అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు, ఫుడ్ సేఫ్టీ అధికారులు హాజరయ్యారు.

# స్వచ్ సర్వేక్షన్ అవగాహన సదస్సుపై కమిషనర్ దిశా నిర్దేశనం

## కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి




**నాగారం,ఫిబ్రవరి25,(నవభూమి న్యూస్):**-నాగారం పురపాలక సంఘం మున్సిపల్ కమిషన్ ఆధ్వర్యంలో నాగారంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో స్వచ్ సర్వేక్షన్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగస్వాములుగా చెత్త ను ప్లాస్టిక్ రహిత పురపాలక సంఘంగా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అలాగే స్థానిక ప్రజలందరు కృషిచెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమములో కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధర్శనం రఘు,డిఆర్‌సిసి కన్సల్టెంట్ కార్తీక్,మహిళా స్వశక్తి సంఘాలు,మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు

# మూడో అంతస్తు బిల్డింగ్ నుంచి యువకుడు దూకడంతో తీవ్రగాయాలు మల్లారెడ్డి హాస్పిటల్‌కు తరలింపు

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 25:(నవభూమి ప్రతినిధి)** సురారం పియస్ పరిదిలోని శ్రీరాం నగర్ కాలనీ లో యువకుడి ఆత్మహత్య ప్రయత్నం రోడ్డుపై బైక్ ఆపి పక్కనే ఉన్న 3అంతస్థుల బిల్డింగ్ పైకి ఎక్కి దూకిన చిట్టిబాబు(32)అనే వ్యక్తి తీవ్ర గాయాలు. స్థానిక మల్లారెడ్డి హాస్పిటల్‌కి తరలించారు.ఈ కేసును సూరారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రజా సంక్షేమమే నా ధ్యేయం: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 25:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.మన రాష్ట్రాన్ని ఆధునిక రంగంలో అగ్రగామిగా నిలుపెందుకు మన ముఖ్య మంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చాలా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాల నుండి పెట్టుబడులని ఆకర్శించి హైదరాబాద్ మహా నగరాన్ని టెక్నాలజీ హబ్ గా మార్చడమే సిఎం రేవంత్ రెడ్డి ,ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి లక్ష్యం అన్నారు.మన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందాన్నారు. ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు


# వారిని బయటకు తీసుకరావడానికి సర్వశక్తులు ఉపయోగిస్తాం మంత్రుల బృందం

## ■ సహాయ చర్యలలో భాగస్వామ్యమైన శాఖలు, సంస్థలతో సమీక్ష సమావేశం

**హైదరాబాద్ ,ఫిబ్రవరి 25, నవభూమి ప్రతినిధి:**- శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాద సంఘటనలు చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావడానికి దేశంలో అందుబాటులో ఉన్న అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణా రావు లు స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆద్వర్యంలోని మంత్రులబృందం నేడు ఎస్ ఎల్ బి సి ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయ కార్యక్రమాలను నేడు స్వయంగా అంచనా వేశారు. అనంతరం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణలు ప్రాజెక్ట్ స్థలంలోని జేపి కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమాద సంఘటన జరిగిన విధానాన్నిరాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ తోసహా సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ, ఈ సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న వివిధ ఏజెన్సీల ప్రతినిధులు వివరించారు. ఎస్.ఎల్బీ.సి సంఘటన స్థలంలో 40 నుండి 50 మీటర్ల మేర బురద నిండుకుందని తెలిపారు. ఈ దుర్ఘటనలో 42 మంది సురక్షితంగా బయటికి రాగా, 8 మంది లోపల చిక్కుకున్నారని వివరించారు. బురద నీటిని వెలికి తీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నామని వివరించారు. ఎడమకాలువ టన్నెల్ లో 11 కిలోమీటర్ల తర్వాత నీటితో కలిగివుందని, అయినప్పటికీ 11 .5 కిలోమీటర్ల దూరం వరకు వివిధ ఏజెన్సీల రక్షణ బృందాలు వెళ్లగలిగాయని వివరించారు. 13 .50 కిలోమీటర్ల వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బీ.ఎం ) ఉందని, అక్కడికి వెళ్లే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నామని అన్నారు. ఇక్కడినుండి ఎయిర్ సప్లై పైప్ లైన్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైనదని అన్నారు. సొరంగంలో ఎంత దూరం వరకు బురద, నీరు ఉందనేది జీ.ఎస్.ఐ., ఎం.జీ.ఆర్.ఐ లు అధ్యయనం చేస్తున్నాయని వెల్లడించారు. చివరి 40 మీటర్లలో నీరు, బురద మట్టి తో ఉందని ఏవిధమైన రాళ్లు, ఇతర ఘన పదార్థాలు ఉన్నట్టు కనిపించడం లేదని స్పష్టం చేశారు. 15 అడుగుల ఎత్తులో, 200 మీటర్ల వరకు ఈ బురద ఉందని అన్నారు. ప్రస్తుతం టన్నెల్ లో 10 వేల ఘనపుటడుగుల (క్యూబిక్ మీటర్లు ) బురద ఉందని ప్రాథమికంగా అంచనా వేశామని, ఈ బురదనీటిని బయటికి తీయడమే ప్రధాన సవాలుగా ఉందని పేర్కొన్నారు. కన్వేయర్ బెల్ట్ కు మరమత్తులు జరుగుతున్నాయని, ఈ కన్వేయర్ బెల్ట్ కు రేపు సాయంత్రం లేదా ఎల్లుండి లోగా మరమత్తులు పూర్తవుతాయని తెలిపారు. ఈ కన్వేయర్ బెల్ట్ ద్వారా గంటకు 800 టన్నుల ఘణపుతడుల బురదను బయటికి తీయ వచ్చని అన్నారు. వీటిని మరింత త్వరిత గతిన వెలికి తీయడానికి అక్కడికి వెళ్లగలిగే జేసీపీ లను తీసుకు పోయేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టన్నెల్ లో గంటకు 3600 నుండి 5000 లీటర్ల ఊట నీరు వస్తుందని తెలిపారు. లోపలినుండి నీటితోపాటు, బురదను కూడా బయటికి తీయడానికి ఒకే పైప్ లైన్ వినియోగించనున్నామని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణా శాఖ స్పెషల్ సి.ఎస్. అర్వింద్ కుమార్, సీఎండీ ముషరాఫ్ అలీ, స్పెషల్ ఆఫీసర్ ఈ. శ్రీధర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఐజి చౌహాన్ టన్నెల్ రంగ నిపుణులు క్రిస్ కూపర్, రాబిన్స్ కంపెనీ ప్రతినిధి గ్రేన్ మేకర్డ్, ఉత్తరాకండ్ లో ఇలాంటి దుర్గటనలో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన నిపుణుల బృందం, జేపీ కి చెందిన పంకజ్ గౌర్, నేవీ కి చెందిన మరికోస్, ప్రసాద్, ఆర్మీ కల్నల్ వికాస్, కల్నల్ సురేష్, మోర్త్ డైరెక్టర్ అన్షు కల్కు, కమాండెంట్ ప్రసన్న, అగ్నిమాపక శాఖ రీజినల్ ఫైయిర్ ఆఫీసర్ సుధాకర్ రావు, హైడ్రా కు చెందిన పాపయ్య, అధికారి సదానందం,, ఉత్తర కాశీ టన్నెల్ రెస్క్యూ ర్యాట్ మైనర్స్ గ్రూప్ ప్రతినిధి ఫిరోజ్ కురేషి, నవయుగ కు చెందిన కుమార్, ఇతర ఉన్నతాధికారుల బృందం హాజరయ్యారు.

# హైదరాబాద్‌లో తాగునీటి కష్టాలు: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం

## ■ మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 25, నవభూమి ప్రతినిధి:**-హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. వేసవి రాకముందే బోర్లు ఎండిపోతున్నాయి, భూగర్భజలాలు తగ్గిపోతున్నాయి. ప్రజలు భారీ మొత్తంలో డబ్బు వెచ్చించి వాటర్ ట్యాంకర్లను తెప్పించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంతకుముందెప్పుడూ హైదరాబాద్‌లో ఇలాంటి తాగునీటి సంక్షోభం లేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదికే పరిస్థితి విషమించింది. నివేదికల ప్రకారం, తెలంగాణలో భూగర్భజలాలు 2.88 బిలియన్ క్యూబిక్ మీటర్లు అడుగంటిపోయాయి. దేశంలోనే భూగర్భ జలాలు భారీగా క్షీణించిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచింది. హైదరాబాద్‌లో 15 అదనపు వర్షపాతం నమోదైనా, భూగర్భజలాలు 1.33 మీటర్లు తగ్గాయి. కూకట్‌పల్లిలో పరిస్థితి మరింత దారుణంగా మారింది. అక్కడ భూగర్భ జలమట్టం ఏకంగా 25.90 మీటర్ల లోతుకు పడిపోయింది. ఇప్పటికే అన్ని నిత్యావసరాల ధరలు కొండెక్కి విలవిలలాడుతున్న సామాన్యులు నీటి ట్యాంకర్ల కోసం వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తున్నది. గొంతు తడుపుకోడానికి కనీసం మంచినీళ్ళు కూడా ఇవ్వలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమది ప్రజాపాలన అని ఊదరగొట్టుకోవడం సిగ్గుచేటు! ప్రభుత్వం ఏమి చేస్తోంది? బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందింది. మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్ధరించడంతో ఎండాకాలంలో మత్తడులు దుంకిన చెరువులు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక, చెరువులు ఎండిపోతున్నాయి, భూగర్భజలాలు తగ్గిపోతున్నాయి. ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం తన ప్రచారంలోనే మునిగిపోయింది. పాలనపై శ్రద్ధ పెట్టకుండా, రాజకీయ కక్షసాధింపు చర్యలతో బిజీగా ఉంది. హైదరాబాద్ నీటి గుక్కెడు మంచి నీళ్ళ కోసం అల్లాడుతోంది, కానీ కాంగ్రెస్ మాత్రం బాధ్యత వహించకుండా తప్పించుకుంటోంది. ఇది వారి పాలనా వైఫల్యానికి నిదర్శనం

# స్టాండింగ్ కమిటీ మెంబర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను సన్మానించిన శివకుమార్ గౌడ్



**కాప్రా,ఫిబ్రవరి25,(నవభూమిన్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలుగా జీహెచ్ఎంసి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సతీమణి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పండాల శివకుమార్ గౌడ్ చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవు ను రెడ్డికాలనీలోని ఆమే నివాసంలో మార్యదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిక్షరిస్తూ అందరికి అందుబాటులో ఉండే బొంతు శ్రీదేవియాదవ్ ను స్టాండింగ్ కమిటి మెంబర్ నియమించడం అభినందనీయమని శివకుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మర్కేట్ కమిటి డైరెక్టర్ నాగిళ్ల బాల్రెడ్డి, నాయకులు నారెడ్డి రాజేశ్వర్రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, గోపాల్ యాదవ్, వేనుగంటి విజయ్ కుమార్,బత్తిని పరుశరాంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిలబస్ మార్చారని.. ఐఐటీ విద్యార్థి సూసైడ్..

### ఎ7వ అంతస్తు నుంచి దూకి..

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి రాహుల్ లావారి బిహార్ లోని పాట్నా ఐఐటీలో ఆత్మహత్య చేసుకున్నాడు. కాలేజీ భవనంలోని ఏడో అంతస్తు నుంచి దూకి సూసైడ్ కు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు, ఐఐటీ పాట్నా డైరెక్టర్ ప్రొఫెసర్ టీఎన్ సింగ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. రాహుల్ ఐఐటీ పాట్నా క్యాంపస్‌లో కంప్యూటర్ సైన్స్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఈ ఘటనపై ఐఐటీ పోలీస్ స్టేషన్ ఇంఛార్జ్ వివేక్ కుమార్ స్పందించారు. "ఐఐటీ పాట్నా క్యాంపస్‌లో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు మాకు సమాచారం వచ్చింది.వెంటనే మా టీమ్ క్యాంపస్, అక్కడి నుంచి ఆసుపత్రికి వెళ్లింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాం. ఆత్మహత్యకు వేరే కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో విచారణ జరుపుతాం" అని అన్నారు. ఇటీవల సిలబస్, సెమిస్టర్‌లో చాలా మార్పులు జరిగాయని, అందువల్లే పరీక్షల్లో ఫెయిల్ అవుతానన్న భయంతోనే ఇలా ఆత్మహత్య చేసుకొని ఉండొచ్చని మిగతా విద్యార్థులు అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులు దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీయాలని వారు డిమాండ్ చేశారు. రాహుల్ మృతిపై అతని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అయితే ఈ ఘటనపై క్యాంపస్ అధికారులు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

# శివరాత్రి ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ సమీక్ష, ఏర్పాట్లపై ఆదేశాలు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** రేపు మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శైవాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ మంత్రి కొండా సురేఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శివరాత్రి సందర్భంగా ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేములవాడ, కాళేశ్వరం, కీసర, ఏడుపాయలు, రామప్ప, పానగల్లు, పాలకుర్తి, వరంగల్ వేయి స్థంభాల గుడి, కాశిబుగ్గ శివాలయం, భద్రకాళి ఆలయం తదితర దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఆయా దేవాలయాల్లోని ఏర్పాట్లపై అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హెూమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్‌మెంట్, తాగునీటి వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, విద్యుద్దీపాల అలంకరణ, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్లు వంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు.

# పరీక్షలు అంటే పండుగల భావించాలి

- చీఫ్ గెస్ట్: వేణు కళ్యాణ్ మోటివేషనల్ స్పీకర్
- ముఖ్యఅతిథి :ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి
- మీ దిశ దశను మార్చే సమయం ఇదే
- మీ పాఠశాలకు మంచి పేరు తేవాలి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి:-** చంపపేట్ డివిజన్ మంద యాదవ రెడ్డి ఫంక్షన్ హాల్ లో 2025 పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా బడ్జెట్ పాఠశాల యాజమాన్యం అసోసియేషన్ తెలంగాణ సరూర్ నగర్ మండలం ఆధ్వర్యంలో యువ జూనియర్ కళాశాలల సహకారంతో 25వ తారీకు పదవ తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బిజినెస్ అండ్ లైఫ్ కోచ్ వేణు కళ్యాణ్ విచ్చేసి విద్యార్థులందరిలో తన మోటివేషనల్ ప్రసంగంతో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించారు అంతేకాక తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల సమాజం పట్ల విద్యార్థుల ప్రవర్తన విషయంలో కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి యువ జూనియర్ కళాశాలల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ నంది కంటి భాస్కర్ కళాశాల ప్రిన్సిపాల్ వో డ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ప్రాక్టీస్ అనేది ముఖ్యం కాదు ప్రిపరేషన్ లో ఉండాలి సెల్ఫోన్ కు దూరంగా ఉండాలి పరీక్ష హాల్లోకి వెళ్లిన తర్వాత భయాన్ని వీడి ఉచ్ఛ్వాస నిశ్వాసలతో మనశ్శాంతిని పెంపొందించుకోవాలి మెదడుఉత్సాహంగా ఉండడం కోసం 100 నుండి ఒకటి వరకు చదవాలి అనే విద్యార్థులకు చక్కటి హితబోధ చేశాడు పదవ తరగతి తర్వాత కెరీర్ గైడెన్స్ విద్యార్థులకు ఇచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో బి స్మార్ట్ సరూర్నగర్ మండల కౌన్సిల్ నెంబర్స్ బి స్మార్ట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రెటరీ బి దేవేందర్ గౌడ్ ట్రెజరర్ ఈ మధుసూదన్ రెడ్డి అధిక సంఖ్యలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయం

- కొండాపూర్ డివిజన్‌లో శంకుస్థాపనలు
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 25:** శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నామని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ నగర్, ప్రేమ్ నగర్ ఎ-బ్లాక్ లలో రూ.65 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి కాలనీల అభివృద్దే ధ్యేయంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామని చెప్పారు. మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తానని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో నియోకజవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 25:** మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, కార్పొరేటర్లకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ శుభాకాంక్షలు తెలియచేశారు. మహా శివరాత్రి పండుగ అతి పవిత్రమైందని, శివుడికి అత్యంత ఇష్టమైన రోజు అని, శివరాత్రి నాడు వాడ వాడలా ఉపవాస దీక్షలు, జాగారంతో వేడుకలు చేసుకుంటారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఆ పరమ శివుడిని ఆరాధిస్తూ ప్రతి ఒక్కరూ పరవశించే పవిత్రమైన రోజు మహా శివరాత్రి అన్నారు. మహా తపస్వి అయిన శివుడు లోక కళ్యాణం కోసం తపస్సు చేశాడని, ఏ మంచి పని అయినా అకుంఠిత దీక్షతో ఓ తపస్సులా ఆచరించాలని, దేనికి చలించరాదని, ఈ విశిష్టతనే శివతత్వం బోధిస్తుందని తెలిపారు. శివ శబ్దం మంగళాత్మకం అని, అందుకే శివుడు అనే పేరు ఎన్నో శుభాలను సూచిస్తుందని, శుభాలన్నీ గుణాలే అని, అనేక గుణాలకు నిలయుడైన వాడే శివుడు అని పేర్కొన్నారు. శివుడిని లోకమంతా ఆరాధిస్తుందని, శివ నామాన్ని జపిస్తుందని, శంకర మహాదేవుని దర్శనం కోసం తపిస్తుందని, ఇదే శివతత్వం అని, మహా శివరాత్రి పర్వదిన ప్రత్యేకం అని పిఏసి చైర్మన్ గాంధీ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# శివహిల్స్ శివాలయం లోపూజలు

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 25:(నవభూమి ప్రతినిధి)** సూరారం మెయిన్ రోడ్డు లోని శివాలయం నగర్ శివహిల్స్ శివాలయం వివిధ పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముద్దా పురం మదన్గ్ గౌడ్ తో పాటు, భక్తులు పాల్గొన్నారు





## రోజుకు వృత్తిదారులకు కమ్యూనిటీ నిర్మాణానికి కృషి: ఎంపి ఈటల



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 25: (నవభూమి ప్రతినిధి)** మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ నివాసం వద్ద వారిని కలిసి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ పరిధిలోని శ్రీ మడేల ప్రజా రజక సేవ సంఘం ఇడ్ల ఎస్–81టిఐసి కాలనీషాపూర్ నగర్ దోబీ ఘాట్ స్థలంలో రజక వృత్తిదారుల అవసరాల నిమిత్తమై కమ్యూనిటీ హాల్ మంజూరు చేయవలసిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే ఎంపీ వివేక్స్పందించి త్వరగా మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రజక సంఘం నాయకులు సింగారం మల్లేష్ ., సంగం ప్రెసిడెంట్ ఎం చంద్రం జనరల్ సెక్రెటరీ ఎం శంకర్ పాల్గొన్నారు

## కెపిహెచ్‌బి కాలని నూతన సిఐకి శుభాకాంక్షలు తెలిపిన కూన సత్యం గౌడ్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 25, (నవభూమి ప్రతినిధి) :** కె.పి.హెచ్.బి కాలని నూతన సిఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రెడ్డి ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పా గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కె.పి.హెచ్.బి కాలని పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటం లో సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూన సాయి తేజ గౌడ్ పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ కప్ విజేతలు వీరే

**సరూర్ నగర్–నవభూమి:** హైదరాబాద్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో, చీఫ్ ఆర్గనైజర్ సీనియర్ మాస్టర్ వి=ల్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ కప్ - 2025, కె.డి.ర్ బ్లిట్జ్ టైక్వాండ అకాడమీ సీనియర్ మాస్టర్ హేమంత్, ఇందిరా హై స్కూల్ స్టూడెంట్స్ పూంసే మరియు స్పర్రింగ్ విభాగంలో 2 **Gold Medals, 2 silver medals, 2 Bronze medals%** సాధించారు,ముఖ్య అతిథి టైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి బహుమతులు అందజేశారు. కెడిర్ బ్లిట్స్ టైక్వాండ అకాడమీ ఫౌండర్ సీనియర్ మాస్టర్ దయాకర్, హేమంత్ మాస్టర్, సురేష్ మాస్టర్, వేణు మాస్టర్, ఉదయ్ మాస్టర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







## నిజాంపేట కార్పొరేషన్‌లో
# మంచినీటి కటకట  ప్రజలకు తప్పని మంచి నీటి కష్టాలు

- ప్రజలకు తప్పని మంచినీటి కష్టాలు - పత్తాలేని అధికారులు - ప్రజాప్రతినిధుల,
- అడుగు అంటిన భూగర్భ జాలాలు- పనిచేయని బోర్లు- నెత్తి కొట్టుకున్న ప్రజలు
- నిజాంపేట్ కార్పొరేషన్‌లో మొదలైన మంచి నీటి కష్టాలు,
- మళ్ళీ నిజాంపేట్‌లో మొదటికి రానున్న మంచినీటి కష్టాలు
- 50ఎంజీల నీటిని మంజూరు చేసి,మంచి నీటి సమస్యను తీర్చండి, లేదంటే జీఎం కార్యాలయం ముందు ధర్నాకు దిగుతాం
- నిజాంపేట్  బిజెపి అధ్యక్షులు భిక్ష పతియాదవ్ హెచ్చరిక



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 25: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో రెండు లక్షల పైగా జనాభా ఉంది. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో గుక్కెడు నీళ్ల కోసం కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో ప్రజలు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. అపుడే గొంతు ఏండుతుంది అలాగే నిజాంపేట కార్పొరేషన్ లో వివిధ గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్మెంట్లు, నూతన కాలనీలు బస్తీలు పెద్ద సంఖ్యలో పెరగడంతో ప్రజలకు సరిపడా నీటిని సరఫరా చేయడానికి బదులుగా వివిధ కారణాలతో జలమండలి నీటి సరఫరాను తగ్గిస్తూ వస్తుందని సెల్ఫ్ ఫండెడ్ స్కీం కింద దాదాపు ఒక్కొక్క అపార్ట్మెంట్ 10 నుండి 15 లక్షలు పెట్టి నల్లా కనెక్షన్ తీసుకున్నప్పటికీ సరిపడ నీళ్లు అందించడం లేదు.వాటర్ వర్క్స్ అధికారులు వాటర్ ట్యాంకర్ల ద్వారా కమర్షియల్ షాపులకు బడా బాబులకు మాత్రం వారికి నచ్చినట్టుగా నీళ్లను అమ్ముకుంటూ పైసలు కమాయిస్తున్నారనిబిజెపి నాయకులు భిక్ష పాతి యాదవ్ విమర్శించారు. అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు అన్నట్టుగా ఇక్కడ ఉన్న హ్యాట్రిక్ ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్ లోని ప్రజల అవసరాలకు తగినట్టుగా నీళ్లను అందించకపోవడంతో ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతిరోజు దాదాపు 2000 ట్యాంకర్ల వరకు ప్రైవేట్ ట్యాంకర్ల నుండి నీళ్ల సప్లై జరుగుతుందన్నారు. ఇప్పుడు కొత్తగా ట్యాంకర్లకు అదనంగా ఫీజులు కట్టాలని అధికారులు ఆంక్షలు పెట్టడంతో వారు నీటి సరఫరాను నిలిపివేయడంతో గత రెండు రోజులుగా ప్రైవేటు టాంకర్లపై ఆధారపడిన వివిధ అపార్ట్మెంట్లో వాసులు నీళ్లు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని వేసవి పెరిగి నీటి కొరత ఏర్పడిన ఈ సందర్భంలో ప్రవేట్ వాటర్ ట్యాంకర్ల పైన ఆంక్షలు విధించడం వలన ఆ భారం సామాన్య ప్రజల పైన పడుతుందని అధికారులు ముందు చూపుతో వ్యవహరిస్తూ అక్రమ నీళ్ల దందాకు చెక్కు

పెడుతూనే రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వివిధ కాలనీలోని ప్రజలకు కార్పొరేషన్ అవసరాలకు ప్రతిరోజు 50 %వీ+ఱ% నీళ్లను తక్షణమే మంజూరు చేసి కార్పొరేషన్ లోని అన్ని ప్రాంతాలకు రోజువారీగా మంచినీళ్లు ఇవ్వాలని క్యాన్ నెంబర్స్ బిల్లుల సమస్యను పరిష్కరించాలని లేదంటే నిజాంపేట వాటర్ వర్క్స్ జిఎం ఆఫీస్ వద్ద వివిధ కాలనీ ప్రజలతో ధర్నా నిర్వహిస్తామని భారతీయ జనతా పార్టీ తరఫున నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు









# వైభవంగా మహాశివరాత్రి మహోత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 25, (నవభూమి ప్రతినిధి) :** బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం నందు ఈ నెల 23'వ తేదీ నుండి నిర్వహిస్తున్న పంచదశ బ్రహ్మోత్సవాలు, 32వ మహాశివరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి పూర్ణ కుంభ స్వాగతం పలికిన అనంతరం రాజేశ్వరరావు స్వామి వారి దివ్య దర్శనమును గావించాగా, ఆలయ ప్రధాన అర్చకులు వారికి వేదశిర్వచనం ప్రసాదించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఆలయంలో శివరాత్రి పర్వదినాన నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు రమేష్, డివిజన్ అధ్యక్షులు కిరణ్, డివిజన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు పీ.ఎస్.ఎన్.మూర్తి ప్రధాన కార్యదర్శి టీ.సి.ప్రసాద్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 2న రాందేవ్ రావు ఆసుపత్రిలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు




**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 25, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి లోని రాందేవ్ రావు ఆసుపత్రిలో మార్చి 2 న ఉచిత మేగా హెల్త్ క్యాంపు నిర్వహించను న్నట్లు ఆసుపత్రి సీఈఓ యోబు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో చర్మ, సుఖ, చెవి, ముక్కు, గొంతు నొప్పి వ్యాధులతో భాధపడుతున్న వారికి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వైద్యుల సలహ మేరకు సీబీపి, ఎఈసీ, ఐజీఈ, అనిమియా ప్రొఫెల్, పీటీఎ, ఐఎంపీ, ఓఎఈ తదితర పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు సి.స్వాతి, కోల్లా శ్రీ హర్ష, ఎస్.శ్వేత, లావణ్య దుగ్గినేని పాల్గొని వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు 8886987866 కు సంప్రదించాలని తెలిపారు.

## బిజెపి జిల్లా మహిళా మోర్చా మాజీ అధ్యక్షులు దిశ కమిటీ మెంబర్ కొల్లోల సుజాత మహా కుంభ మేళలో పుణ్య స్నానాలు

**ఖైరతాబాద్ 25 ఫిబ్రవరి (నవభూమి ప్రతినిధి)-** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13వ తేదీ నుంచి మహా కుంభమేళా, వేద పండితులు, మహా మునులు, నాగసదువులు విచ్చేయడం తో కుంభ మేళ ప్రారంభం అయింది. ఫిబ్రవరి 26వ తేదీన ఈ మహా కుంభమేళా ముగియనుండగా.. 144 సంవత్సరం ఒకసారి వచ్చే మహా కుంభ మేళాలో పుణ్య స్నానాలు ఆచరించి ఆ హరి హారులకు పూజలు ఘంగా నిర్వహించి.లిఈ యొక్క ఆద్యాత్మిక మహా కుంభ మేళా పర్వదినములోని త్రివేణి సంగమంలో పవిత్ర జలంతో కళకళలాడుతూ త్రివేణీ సంగమం శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి, యమున, సరస్వతి మతాల నదుల కలయిక దివ్య కాంతి చేసే జలదరలో స్నానాలు ఆచరించి పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాము ఇలాంటి ఎన్నెన్నో జన్మలకు దక్కని అదృష్టంగా మాకు అందరికీ మా కుటుంబంతో పాల్గొనడం మా అదృష్టంగా దైవ అనుగ్రహం భావిస్తున్నాము..శివ కుమార్ చిట్ల తన తోటి గౌరవ మీడియా మిత్రులకు, మాకు కలిగిన శ్రీ దేవీ దేవతలు, శ్రీహరి మహాదేవులు అనుగ్రహాన్ని, కృప, పుణ్యం వారు కూడా భాగస్వాములే అని అన్నారు... అని తదుపరి శ్రీ భాల రాముడు అయ్యోధ్య మరియు కాశీ క్షేత్రంలో శ్రీ విశ్వేషురిన్ని దర్శించుకోవడం పుణ్యప్రదంగా భావిస్తున్నాము... దేశ విదేశాలనుండి ఈ అధ్యాత్మిక పుణ్య క్షేత్రాలను దర్శించుకునే భాగ్యం వారికూడ దక్కింది.






## రూ.46 లక్షల వ్యయంతో
# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బండారి శంకుస్థాపన

- కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి



**కాప్రా,ఫిబ్రవరి25,(నవభూమి న్యూస్):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్ కాలనీలో సుమారు 46 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఈ సిసి రోడ్ పీర్లకోట నుండి బాక్స్ రేట్ వరకు ఉన్న నాలుగు లైన్లలో ఉంటున్న అలాగే ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని, డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకి, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇనస్పెక్టర్ చారి, నాయకులు వంజలి ప్రవీణ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ ముదిరాజ్ దుర్గారెడ్డి, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, శశి రాజ్, మహేష్, గణేష్, రామకృష్ణ, చారి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- శేరిలింగంపల్లి డివిజన్‌లో సీసీ రోడ్లకు శంకుస్థాపన




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 25:** మెరుగైన రవాణా సౌకర్యం, సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని భాగ్యలక్ష్మీ నగర్ ఫేస్-2, ఆలిండ్ కాలనీలలో రూ. 65 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియజేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో నాయకులు ఎం.రాజు యాదవ్, బి.గోపాల్ యాదవ్, నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

- మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్
- జెపిఎన్ నగర్‌లో సీసీ రోడ్ల పనుల పరిశీలన




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 25:** అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీవాసులతో కలసి కార్పొరేటర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ జెపిఎన్ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తామని, సీసీ రోడ్లు, అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని చెప్పారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, మెరుగైన రవాణా సౌకర్యం కోసం శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, డివిజన్ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెపి నగర్ కాలనీ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, కాలనీవాసులు రాఘవరావు, సంపత్ రెడ్డి, అశోక్, వెంకట రెడ్డి, డాక్టర్ సుధాకర్, ఓంకార్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, రవీంద్రనాథ్, శ్రీనివాసరావు, వెంకటరత్నం, వీరయ్య, వర్మ,జీవన్, పాల్గొన్నారు

## రాష్ట్రవ్యాప్తంగా టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం

### హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర నేతలు, మార్చి 25 వరకు సభ్యత్వ నమోదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, నవభూమి ప్రతినిధి:-** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. మార్చి 25వ తేదీ వరకు నెల రోజుల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమాన్ని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య మంగళవారం ఉదయం హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభించారు. ఫెడరేషన్ అనుబంధ హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్ యూజే) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్ జర్నలిస్టులకు సభ్యత్వం అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, సంఘానికి సభ్యత్వం బలమని, సభ్యులకు సంఘం అండగా ఉండడం అవసరమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, దాడుల నివారణ, హక్కుల సాధనే ఫెడరేషన్ లక్ష్యమని, జర్నలిస్టుల సమస్యలపై బలమైన పోరాటాలు చేసే ఏకైక సంఘం ఫెడరేషన్ మాత్రమే అని అన్నారు. ఇతర జర్నలిస్టు సంఘాల పట్ల జర్నలిస్టుల్లో నమ్మక విశ్వాసం కోల్పోయారని, అవకాశవాదంతో ప్రభుత్వ పదవులు పొంది జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. అలాంటి సంఘాలను జర్నలిస్టులు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. జర్నలిస్టుల పక్షాన నిలిచిన పోరాడుతున్న ఏకైక సంఘం ఫెడరేషన్ లో సభ్యులుగా చేరాలని మామిడి సోమయ్య జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన మోసం ఏ ప్రభుత్వం చేయలేదని, పదేళ్లుగా ఎంతో మంది జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఫెడరేషన్ చేస్తున్న పోరాటాలకు జర్నలిస్టులంతా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, సంఘంలో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్, హెచ్ యూజే అధ్యక్షుడు అరుణ్ కుమార్, కార్యదర్శి జగదీశ్వర్, పి.విజయ,హెచ్ యూజే నాయకులు నర్సింహ,వర్కాల కృష్ణ, సతీష్ ముదిరాజ్,జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

### ప్రత్యేక పూజలు చేసిన కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకటపల్లి, ఫిబ్రవరి 25, (నవభూమి ప్రతినిధి) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి నియోజక వర్గం లోని కూకట్ పల్లి గ్రామ (కొత్త శివాలయం) శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల నాగేశ్వర్ రావు, గూడెపు నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు రంగా భాస్కర్ గౌడ్, సురువు వెంకట్ రావు, మేకల రమేష్, ఐతాబాద శారద, శ్రీనివాస్, గంట విద్యాసాగర్, శ్రీకాంత్ ముదిరాజ్, పుర్ర కృష్ణ, శివచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో చికెన్ ప్రియుల సందడి

**దమ్మపేట ఫిబ్రవరి 25 నవభూమి:** దమ్మపేట లో మంగళవారం చికెన్ ప్రియులు సందడి చేశారు. వెంకోబు చికెన్ కంపెనీ వాళ్లు మంగళవారం ఉచితంగా చికెన్ లెగ్ పీస్ లు, ఉడకబెట్టిన గుడ్లు ఉచితంగా పంపిణి చేశారు. 100 డిగ్రీలో వేడిలో చికెన్, గుడ్లు వండితే ఏ ప్రమాదం లేదని కంపెనీ చెబుతోంది. ఆవేడిలో ఏ వైరస్ ప్రభావం ఉండదు అనిచెప్పారు.

## వాటర్ వర్క్స్ అధికారుల నిర్వాకం వల్ల

# నిజాంపేట్‌లో మంచినీటి సమస్య

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్
- ట్యాంకర్లను డ్రైవర్లను ఇబ్బంది పెడితే సంహించేది లేదు







**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 25:(నవభూమి ప్రతినిధి):-** నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో తమ సమస్యలను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దృష్టికి తీసుకెళ్లిన ట్యాంకర్ల యాజమానులు,డ్రైవర్లు కొత్త ఆంక్షలతో ప్రభుత్వం వేధిస్తోందని, అందువల్లే నీటి సరఫరాను ఆపేశామని డ్రైవర్లు ఎమ్మెల్సీ దృష్టికితీసుకెళ్లారు. ట్యాంకర్లయజమానులు, డ్రైవర్ల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వెంటనే అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వానికి, అధికారులకు ముందు చూపులేకపోవడం వల్లే నీటి కొరత ఏర్పడిందనిఆగ్రహంవ్యక్తంచేశారుమోటార్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి తేవడం, ట్యాంకర్లకు అదనంగా ఫీజులు కట్టాలని బెదిరించడం ఏంటని నిలదీశారు. పైగా ట్యాంకర్ల యజమానులు వేల రూపాయల డిపాజిట్లు కట్టాలని ఆంక్షలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. వేసవి పెరిగి నీటి కొరత ఏర్పడిన ఈ సమయంలో ఈ ఆంక్షలు ప్రజలకు మరిన్ని నీటి కష్టాలకు కారణం అవుతోందన్నారు. ప్రభుత్వం, అధికారులు ముందుచూపుతో వ్యవహరిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు ప్రభుత్వం నీటిని సరఫరా చేయకపోగా ప్రజలకు ప్రైవేట్ ట్యాంకర్లు అందుబాటులో లేకుండా చేయడందారుణమని మండిపడ్డారు. ప్రభుత్వం చేయలేని పనిని ట్యాంకర్లు చేస్తుంటే అడ్డుకోవడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. వెంటనే ట్యాంకర్లపై ఒత్తిడి మానేసి ప్రజల నీటి కష్టాలను తొలగించాలని సూచించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 126 డివిజన్ జగద్గిరిగుట్టలో గల మైసమ్మ నగర్ బి బ్లాక్ నూతన కమిటీ సభ్యులు ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కె .జగన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నీ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శంభీపూర్ రాజు అభినందించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి పనులకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బసవప్పా, గుప్తా ప్రధాన కార్యదర్శి బండారి రవీందర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ యాదవ్, బస్తీ పెద్దలు పాపిరెడ్డి, ఎల్ఐసి వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, రాములు, రాజయ్య, చంద్రయ్య, సంగమేష్, కురుమారెడ్డి, రమేష్ చారి, సంతోష్ ముదిరాజ్, వెంకట్రావు, భాస్కర్, ప్రేమ్ సాయి, సాయికిరణ్, నాగార్జున తదితరులున్నారు.

## ప్రజలపై మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 25, ( నవభూమి ప్రతినిధి) :** ప్రజలపై మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ కళ్యాణి నగర్ లో, ఫతేనగర్ డివిజన్ లోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయంలో, కూకట్ పల్లి లోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానంలలో నిర్వహించిన స్వామి వారి కల్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛరణలతో మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు సత్యం శ్రీరంగం ని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించాలన్నారు. శివ నామస్మరణ ముక్తికి, మోక్షానికి సరైన మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ హరిచంద్, మాజీ కార్పొరేటర్ కృష్ణగౌడ్, కంచి మహేందర్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ముదిరాజ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, రాజు ముదిరాజ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ లు నరసింహారావు, నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు వరహాల స్వామి, గుండ జ్యోతి, భాస్కర్, వెంకట్ రావు, శారద, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్టే ప్రసన్న కుమార్, మహేందర్, శేఖర్ గజానంద్, హేమంత్, రాము గౌడ్, ప్రసన్న, భక్తులు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.